## క్లుప్తంగా

### కొనుగోలు కేంద్రం ప్రారంభం

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని పెద్ద హనుమాన్ మందిరం వద్ద డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఆదివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వాహకులు గడ్డం రమేశ్‌రెడ్డి ప్రారంభించారు. దొడ్డు రకం వడ్ల ధర క్వింటాల్‌కు రూ.2,203, సన్నరకాలకు ధర రూ.2,183 మద్దతు ధర అందిస్తున్నామని.. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుమ్మరి చిన్నయ్య, వినయ్ సాగర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

### మహాసభ విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

తానూరు: హైదరాబాద్‌లో ఈనెల 11న మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం తానూరులో మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సభకు ప్రధాని నరేంద్రమోదీ హాజరవుతున్నారని.. ప్రజలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శులు గడ్డం తుకారాం, నందకుమార్, బాబు, సాయిచంద్, నరేశ్, సాహెబ్‌రావ్ తదితరులు ఉన్నారు.

### డీఎస్పీ నాయకుల ప్రచారం

మామడ: మండలంలోని కొరిటికల్ గ్రామంలో ధర్మసమాజ్ పార్టీ(డీఎస్పీ) ఎమ్మెల్యే అభ్యర్థి రామగిరి రవీందర్ ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు అన్ని రంగాల్లో సమాన వాటా పొందాలంటే టార్చ్‌లైట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సుధాకర్, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకుందాం



కవాతులో సీఐ వినోద్‌రెడ్డి, బలగాలు

లోకేశ్వరం: అసెంబ్లీ ఎన్నికల వేళ అల్లర్లకు పాల్పడకుండా.. ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకుందామని ముధోల్ సీఐ వినోద్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వీధుల గుండా బలగాలతో స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. గ్రామాల్లో అవాంఛనీయ ఘటనలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం వాహనాల తనిఖీ చేపట్టారు. వారి వెంట లోకేశ్వరం ఎస్సై సాయికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

### యాదవ సంఘ కార్యవర్గం



నూతన కార్యవర్గ సభ్యులు

కడెం: ఖానాపూర్ నియోజకవర్గ యాదవ సంఘ కార్యవర్గాన్ని ఆదివారం మండలకేంద్రంలోని రామాలయ ఆవరణలో ఎన్నుకున్నారు. సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎట్టెం దేవన్న, ప్రధాన కార్యదర్శిగా రాపల్లి రవి, ఉపాధ్యక్షులుగా గొట్ల రాజేశ్, కాశవేణి శ్రీనివాస్, కోశాధికారిగా భరత్, గౌరవ అధ్యక్షులుగా తోట్ల రాజమౌళి, లోక్రె మనోహర్, జాయింట్ సెక్రటరీగా సూర్యకాంత్, కార్యవర్గ సభ్యులుగా దాసరి కృష్ణమూర్తియాదవ్, రాజమల్లయ్య, సత్యనారాయణ, దాసరి పోశన్న, శ్రీనివాస్, ఎర్రన్న, రాజన్న, నర్సయ్య, మల్లేశ్, పోచమల్లు ఎన్నికయ్యారు. యాదవ సంఘం రాష్ట్ర కన్వీనర్ జక్కుల నవీన్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

### మేరు సంఘం కార్యవర్గం

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో లక్ష్మణచాంద గ్రామ మేరు సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఆ సంఘం గ్రామ గౌరవ అధ్యక్షులుగా కొట్టూరి నారాయణ (టీచర్), కొట్టూరి రాములు, కొట్టూరి గంగాధర్, రాయుళ్ల వెంకన్న, అధ్యక్షుడిగా కొట్టూరు నరేందర్, ఉపాధ్యక్షులుగా కొట్టూరి సత్యనారాయణ, కొట్టూరు కిశోర్, రాయుళ్ల కిషన్, పోల్కం లింబాద్రి, ప్రధాన కార్యదర్శిగా రాయుళ్ల ఉదయ్, కోశాధికారిగా కొట్టూరు మనోహర్, కార్యదర్శులుగా రాయిళ్ల సంతోష్, కొట్టూరు శివకుమార్, పోల్కం కిషన్, సలహాదారులుగా రాపర్తి అశోక్, కొట్టూరు నాగరాజు, వినోద్‌కుమార్, శ్రీకాంత్, రాములును ఎన్నుకున్నారు.

### నూతన కార్యవర్గం

సోన్: మండల కేంద్రంలో ఆదివారం శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోన్ గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ఓరగంటి ఓంప్రకాశ్, కోశాధికారిగా బిట్లింగ్ శ్రీనివాస్, కార్యదర్శిగా ఓరుగంటి వెంకటనర్సయ్య, బోల్‌మేస్త్రీగా ఓరుగంటి నర్సయ్య ఎన్నికైనట్లు సభ్యులు తెలిపారు.

# అధ్వాన రోడ్లతో అవస్థలు..!

- తవ్వి వదిలేయడంతో ఏర్పడిన గుంతలు
- రోడ్ల పక్కన ప్రమాదకరంగా కంకర కుప్పలు
- చర్యలు చేపట్టాలని ప్రజల వేడుకోలు



భగత్‌సింగ్ చౌక్ మలుపు వద్ద పూడ్చకుండా వదిలేసిన గుంత

భైంసాటౌన్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు అధ్వానంగా మారాయి. రోడ్లపై తవ్వి వదిలేసిన గుంతలు, రోడ్ల పక్కన ఇసుక, కంకర కుప్పలు పోస్తుండడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సీసీ రోడ్లు సైతం కంకర తేలి వాహనదారులకు ఇబ్బందిగా మారాయి. స్థానిక కుభీర్ చౌరస్తాలోని వివేకానంద చౌక్ వద్ద రోడ్డు అధ్వానంగా మారింది. వర్షాలకు రోడ్డు కొట్టుకుపోయి పెద్దగుంత ఏర్పడింది. మున్సిపల్ అధికారులు మొరం వేసి పూడ్చినా మళ్లీ వర్షాలకు కొట్టుకుపోతోంది. ఇటీవల డ్రెయినేజీ పూర్తిగా తవ్వి కొత్తగా నిర్మించడంతో పారకానికి ఇబ్బందులు తొలిగాయి. కానీ సీసీ రోడ్డు వేయకపోవడంతో ఏర్పడిన గుంతలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సీసీ రోడ్డు వేసి ఇబ్బందులు తీర్చాలని వాహనదారులు కోరుతున్నారు. అలాగే పాతసినిమా థియేటర్ రోడ్డు నుంచి కమల థియేటర్ వరకు రోడ్డుపై కంకర తేలింది. మలుపు వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ కోసం తవ్విన గుంత పూడ్చకుండా వదిలేశారు. స్థానిక ఆరాధన ఆస్పత్రి నుంచి గోకుల్‌నగర్‌కు వచ్చే మార్గంలో సైతం మలుపు వద్ద గుంత తవ్వి మట్టిని రోడ్డు పక్కన వదిలేయడంతో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు అవస్థలు తప్పడం లేదు.



గోకుల్‌నగర్‌లో మలుపు వద్ద మట్టి, కంకరకుప్పలు



కుభీర్ చౌరస్తా వద్ద గుంతలమయంగా రోడ్డు

**సమస్యలు పరిష్కరించాలి..**

పేరుకు మున్సిపాలిటీ అయినా దెబ్బతిన్న రోడ్లతో ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి గుంతలు పూడ్చి ఇసుక, కంకర కుప్పలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జోరుగా బీజేపీ నేతల ప్రచారం



లోకేశ్వరం: హవర్గాలో రామారావ్‌పటేల్‌కు ఓటేయాలని ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

భైంసారూరల్: ముధోల్ ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి రామారావ్‌పటేల్‌ను గెలిపించాలని ఆయన తనయుడు సందీప్ మండలంలోని చుచుంద్ గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నుంచి 150 మంది బీజేపీలో చేరారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తాలోడ్ శ్రీనివాస్, మిర్జాపూర్ ఎంపీటీసీ రజాక్, సోలంకి భీంరావుపటేల్, పండిత్‌రావు పటేల్, ఆనంద్‌రావు, ప్రకాశ్, భూమేశ్, నాగేశ్, సిద్ధిరాం ఉన్నారు.

లోకేశ్వరం: మండలంలోని హవర్గ, బిలిలో గ్రామాల్లో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు మహేందర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. జయసాగర్, సాయన్న, మంద భాస్కర్, సాయినాథ్ పటేల్, కుంటాల భోజన్న, అనిల్ ఉన్నారు.

ముధోల్: మండలంలోని వడ్తాల్‌లో బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా రామారావ్ పటేల్‌ను గెలిపించాలని కోరారు. రమేశ్, నర్సాగౌడ్ ఉన్నారు.

కుభీర్: మండలంలోని పార్డి(బి)లో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక రాజరాజేశ్వర మందిరంలో పూజలు చేశారు. కమలం గుర్తుకు ఓటేసి రామారావ్ పటేల్‌ను గెలిపించాలని కోరారు. రామారావ్ తనయుడు సతీష్ పటేల్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.శేఖర్, లింబాద్రి, కనకయ్య, నాగేందర్, మల్లేశ్, శేఖర్ తదితరులున్నారు.

# కార్యకర్తలే కమలానికి అండ

- నిర్మల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి



బీజేపీలో చేరిన వారితో మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్: బీజేపీకి కార్యకర్తలే అండ అని.. వారే ఎన్నికల్లో గెలిపిస్తారని ఆ పార్టీ నిర్మల్ అభ్యర్థి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని ఏలేటి నివాసంలో వివిధ గ్రామాల నుంచి అనేక మంది ఆదివారం బీజేపీలో చేరగా ఆయన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సారంగపూర్ మండలంలోని పొట్యా మాజీ సర్పంచ్ బండారి రవి, శ్రీనివాస్‌చారి, వంజర్ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు అశోక్‌యాదవ్, శ్రీనివాస్, వీడీసీ అధ్యక్షుడు రమేశ్, చించోలి(బి)కి చెందిన నాయకులు, జాం గ్రామానికి చెందిన నాయకులు బీజేపీలో చేరారు. నిర్మల్‌లోని ఆర్యవైశ్య సంఘ నేతలు, మంజులాపూర్‌కు చెందిన ఎన్ఆర్ఐ అయిండ్ల సాత్విక్‌తోపాటు పలువురు చేరారు. నిర్మల్‌లోని బంగల్‌పేట్ యువకులు, కస్బాకాలనీ రజకసంఘ సభ్యులు, కురన్నపేట, బాలాజీవాడలకు చెందిన యువకులు, మహిళలు, నిర్మల్‌రూరల్ మండలం ముటాపూర్ యువకులు, నర్సాపూర్ మండలం రాంపూర్ అంబేడ్కర్‌యూత్ సభ్యులు, మామడ మండలం కొర్టికల్, లక్ష్మణచాంద మండలం మల్లాపూర్, దిలావర్‌పూర్ మండలం మాయాపూర్, ఒడ్డెపల్లి నాయకులు ఏలేటి సమక్షంలో బీజేపీలో చేరారు.

లక్ష్మణచాంద: మహేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రంజిత్, శ్రీనివాస్, రాజేశ్వర్, మల్లేశ్, అజయ్, సురేశ్ పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో బీజేపీ జెండా ఎగురవేయాలి

- ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాథోడ్ రమేశ్



బుట్టాపూర్‌లో ప్రచారం చేస్తున్న రాథోడ్ రమేశ్

దస్తురాబాద్: ఖానాపూర్‌లో బీజేపీ జెండా ఎగురవేయాలని ఆ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ అన్నారు. ఆదివారం మండలంలోని బుట్టాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని మున్యాల తండాకు చెందిన 90 మంది యువకులు బీజేపీలో చేరగా ఆయన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మణ్, సిరుప సంతోష్, హనుమాగౌడ్, చుంచు వెంకన్న, సాగర్, స్వామి, రాజేశం, రాయమల్లు, రఘు తదితరులున్నారు.

కడెం: మండలంలోని కడెం, పెద్దూర్, పెద్దూర్‌తండాల్లో ఆదివారం బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో రాథోడ్‌రమేశ్‌ను గెలిపించాలని కోరారు. ఆ పార్టీ మండలాధ్యక్షుడు కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి రాజేందర్, ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, మోహన్‌నాయక్, ధీరజ్, వేణు, కృష్ణ, దేవరాజ్, రమేశ్, సత్తెన్న ఉన్నారు.

ఖానాపూర్: ఖానాపూర్ ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి రాథోడ్ రమేశ్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని సత్తన్‌పల్లి గ్రామ యువకులు పలు గ్రామాల్లో బైక్‌ర్యాలీ తీశారు.

## ఎన్నికల సిత్రాలు

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు కూతురు మాధురి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా ఓ హోటల్‌లో మిర్చీలు వేసి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఓ ఇంట్లో బీడీలు చుడుతున్న మహిళల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను వివరించి చేతి గుర్తుకు ఓటేయాలని కోరారు.





ఎన్నికల వేళ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు రాజకీయ నాయకులు కష్టాలు పడుతున్నారు. దిలావర్‌పూర్‌లోని పలు వార్డుల్లో ఆదివారం బీఆర్ఎస్ కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఓ రైతు ఎడ్ల బండిపై చేను నుంచి ఇంటికి తీసుకొచ్చిన పత్తి బస్తాలను ఆత్మ డైరెక్టర్ సప్పల రవి, రమాకాంత్ వాటిని ఇంట్లోకి మోసుకెళ్లారు. ఆ దృశ్యమిది. - దిలావర్‌పూర్

### నేడు మంత్రి పర్యటన

లక్ష్మణచాంద: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం మంత్రి ఐకేరెడ్డి పర్యటిస్తారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 8:30 గంటలకు కనకపూర్‌లో, 9:30గంటలకు వడ్యాల్‌లో, 10:30గంటలకు రాచాపూర్‌లో, 11:30గంటలకు పీచరలో, మధ్యాహ్నం 12:30గంటలకు ధర్మారంలో, రెండు గంటలకు మల్లాపూర్‌లో, 3గంటలకు మునిపెల్లిలో, సాయంత్రం నాలుగు గంటలకు మాచాపూర్‌లో, ఐదు గంటలకు పార్పెల్లి తండాలో, 5:30 గంటలకు పార్పెల్లిలో కార్యక్రమం ఉంటుందని.. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

### నేడు మహాయజ్ఞం

సోన్: మండలంలోని పాక్‌పట్ల శ్రీసరస్వతీ విద్యానికేతన్ పాఠశాలలో సోమవారం వేద పండితుల ఆధ్వర్యంలో మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు పాఠశాల నిర్వాహకులు మల్లేశ్‌యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. దుర్గాదేవి ఉపాసకులు శ్రీకిషన్ పంతులు ఆదిలాబాద్ వారిచే నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం మహాఅన్నదానం ఉంటుందని తెలిపారు.

### ‘మోసం చేసిన కేసీఆర్’

ఖానాపూర్: దళితబంధు, డబుల్‌బెడ్‌రూం, దళితులకు మూడెకరాలు, గృహలక్ష్మి వంటి పథకాలతో సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశాడని.. ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్ అన్నారు. ఆదివారం మండలంలోని పాత ఎల్లాపూర్ పంచాయతీ పరిధిలోని ఒడ్డెవాడలో పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. రుణమాఫీ కోసం ఐదేళ్లపాటు కాలయాపన చేసి రైతులను మోసం చేశాడని ఆరోపించారు. ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సురేందర్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు స్వరూప, గణేశ్, హైమద్, ఎల్లయ్య తదితరులున్నారు.

### గజ్జలమ్మ దేవికి పూజలు

కుంటాల: కుంటాల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మి ఆలయాల్లో ఆదివారం భక్తులు పూజలు నిర్వహించారు. జక్కని గజేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో అమ్మవార్లకు అభిషేకం, అలంకరణ, పల్లకి సేవ చేపట్టారు. మహారాష్ట్రలోని నాందేడ్, ధర్మాబాద్, శివుని, అప్పారావుపేట్, బోకర్, మలక్‌జాం ప్రాంతాల భక్తులు తరలివచ్చి నైవేద్యంగా బోనాలు సమర్పించారు. బోనగిరి లక్ష్మి–పెద్ద రాములు, కోమల–రామకృష్ణ దంపతులు గజ్జలమ్మ దేవికి ఐదు తులాల వెండిని బహూకరించారు.

### ముగిసిన ప్రతిష్ఠాపన మహోత్సవాలు

కుంటాల: మండలంలోని అంబకంటి తండాలో శ్రీ జగదాంబదేవి, రాంరావు మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఆదివారం ముగిశాయి. వేద పండితుడు శ్రీ భగవాన్ జోషి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, జెడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి, సర్పంచులు జాదవ్ శంకర్, ప్రదీప్‌కుమార్, ఎంపీటీసీ సుధాకర్, ఎస్సై హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

### గుండంపల్లి ఏఈవోకు ప్రశంసలు

దిలావర్‌పూర్: రైతుబీమా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ మొదలు నామినీకి పరిహారం అందే ప్రక్రియను జిల్లా అధికారులు త్వరితగతిన పూర్తి చేస్తున్నారు. దిలావర్‌పూర్ మండలంలోని గుండంపల్లి క్లస్టర్ ఏఈవో శ్రీవాణి మూడు విభాగాల్లో టాప్ ర్యాంకు సాధించింది. మండలంలోని మూడు క్లస్టర్లలో ప్రథమ, జిల్లా వ్యాప్తంగా నాలుగో, రాష్ట్ర స్థాయిలో 14వ స్థానంలో నిలిచింది. రైతుబీమాకు అర్హులైనవారు, మరణించిన రైతుల వివరాలు సేకరించడం, డెత్ స్క్రీన్‌తోపాటు, డాక్యుమెంటేషన్ ఆన్‌లైన్ చేయడంలో తనకంటూ ప్రత్యేకత చాటుకున్నారు. ఈనెల 2న కాల్వతండాలో మరణించిన రాథోడ్ శీలాబాయి అనే రైతులకు వివరాలను మరణించిన రోజే సేకరించి డెత్ స్క్రీనింగ్, 3న డాక్యుమెంటేషన్ ప్రక్రియ చేయడంతో జిల్లా వ్యవసాయాధికారి అంజిప్రసాద్ ఏఈవోను అభినందించారు. ఎల్ఐసీ ఐదు పనిదినాల్లో రూ.ఐదు లక్షల బీమా పరిహారం నామినీ ఖాతాల్లో జమవుతుందని ఏఈవో తెలిపారు.

# అభివృద్ధి చూసి అవకాశమివ్వండి

- ముధోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి



తానూరు: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

తానూరు: చేసిన అభివృద్ధి చూసి మరోసారి అవకాశం ఇవ్వాలని ముధోల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండలంలోని బెల్‌తరోడా గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకుముందు దత్తాత్రేయ, హనుమాన్ ఆలయాల్లో పూజలు చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి.. వీధుల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. బెల్‌తరోడా గ్రామాన్ని మండలంగా ప్రకటించినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. మొగ్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో విలాస్ గాదేవార్, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న ,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణ, బెల్‌తరోడా సర్పంచ్ సాయినాథ్, మధుపటేల్, ఉత్తం బాలేరావ్, హట్టిరావ్ లక్ష్మణ్, విఠల్, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

ముధోల్: మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ముధోల్‌లో ఆయన మాట్లాడారు. మాజీ ఎంపీపీ ఎజాజొద్దీన్, చించాల మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ 300 మంది అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరగా.. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు సరస్వతీనగర్, పిప్రి, న్యూముధ్గల్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. విలాస్ గాదేవార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, సురేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖాలీద్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పోతన్నయాదవ్, బాలాజీ తదితరులున్నారు.

# ‘ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి’

భైంసాటౌన్: ముధోల్ నియోజకవర్గంలో ఎస్టీఎస్‌డీ నిధుల దుర్వినియోగంపై ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సమాధానం చెప్పాలని భైంసా ఏఎంసీ చైర్మన్ రాజేశ్ బాబు డిమాండ్ చేశారు. స్థానిక ఎస్ఎస్ కాటన్‌లో ఆదివారం మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బంధుప్రీతితో ఎస్టీ నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. తాను అభివృద్ధిని అడ్డుకుంటున్నానని రంగారివాడకు చెందిన కొందరు నిరసన తెలిపారని, అభివృద్ధిని అడ్డుకోవడం తన ఉద్దేశం కాదన్నారు. ఎస్టీ నిధులతో బీసీ వాడల్లో రోడ్ల నిర్మాణం సరికాదన్నారు. ముధోల్ బీఆర్ఎస్ నాయకులు సూర్యంరెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆరోపణలు అవాస్తవమని నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు.

# కాంగ్రెస్ వస్తే రూ.2 లక్షల రుణమాఫీ

- ఆ పార్టీ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జు



వెడ్మ బొజ్జుకు స్వాగతం పలుకుతున్న ప్రజలు

ఖానాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తుందని ఆ పార్టీ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జు అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తపేట్, బావాపూర్(కే), గోసంపల్లె, గోడలపంపు గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్‌లో చేరారు. దయానంద్, చిన్నం సత్యం, షబ్బీర్‌పాషా, తోట సత్యం, అమానుల్లాఖాన్, గంగనర్సయ్య, సంతోశ్, సలీంఖాన్, శంకర్, శ్రీనివాస్, తదితరులున్నారు.

దస్తురాబాద్: మండలంలోని రేవోజీపేటలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జు ప్రచారం చేశారు. ఉపసర్పంచ్ కొమురవెల్లి, రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షుడు రాజేందర్, 150 మంది కాంగ్రెస్‌లో చేరారు. మండలాధ్యక్షుడు దుర్గం మల్లేశ్, నరేశ్‌రెడ్డి, శ్రీనివాస్, రంజిత్, నాగన్న పాల్గొన్నారు.

# కార్యకర్తలకు బీఆర్ఎస్‌లో గుర్తింపు

- ఆ పార్టీ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్



కార్యాలయం ప్రారంభిస్తున్న జాన్సన్‌నాయక్

ఖానాపూర్: పని చేసే కార్యకర్తలకు బీఆర్ఎస్‌లో గుర్తింపు ఉంటుందని ఆ పార్టీ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని మస్కాపూర్ గ్రామంలోని ఎల్ఆర్ గార్డెన్ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. కార్యకర్తలే తన బలం, బలగమని అన్నారు. అంతకుముందు పట్టణంలోని శాంతినగర్ కాలనీలో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, ఎంపీపీ మోహిద్, నాయకులు వెంకా గౌడ్, రామునాయక్, జానుబాయి, రాజగంగన్న, ఖలీల్, నారాయణరావు, సుమన్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



నిర్మల్‌రూరల్: ముజ్గిలో ప్రచారం చేస్తున్న నేతలు

దిలావర్‌పూర్: మండలంలోని బన్సపల్లి, సాంగ్వి, కంజర్, మల్లాపూర్ గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిర్మల్ ఎమ్మెల్యేగా ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పీఏసీఎస్ చైర్మన్ పి.వి.రమణారెడ్డి, బన్సపల్లి ఉప సర్పంచ్ ప్రభాకర్‌గౌడ్, స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ గంగాధర్‌గౌడ్, నాగుల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. దిలావర్‌పూర్‌లోని నవాంజనేయ ఆలయం నుంచి ఎంపీపీ పాల్దె అక్షర అనిల్, బీఆర్ఎస్ నేత కోడె నవీన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ధని రవి, నంద ముత్యం, సప్పల రవి, హరి పాటిల్ పాల్గొన్నారు.

నిర్మల్‌రూరల్: మూడోసారి కూడా బీఆర్ఎస్‌నే గెలిపించాలని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్ అన్నారు. మండలంలోని కౌట్ల(కె), న్యూముజ్గి, తాంసి గ్రామాల్లో ఆదివారం ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ టెంపుల్ చైర్మన్ గుమ్మడి గంగాధర్ గౌడ్, చిన్నయ్య, గౌడ సంఘం నాయకులు అశ్విన్ గౌడ్, రాజ్‌కుమార్‌గౌడ్, రాజేశ్వర్‌గౌడ్, రాజేశ్వర్ గౌడ్,రాజాగౌడ్ పాల్గొన్నారు.

లోకేశ్వరం: ముధోల్ ఎమ్మెల్యేగా విఠల్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, రత్నాకర్‌రావు, సుదర్శన్‌రెడ్డి, శ్యాంసుందర్, హరీశ్ తదితరులున్నారు.

భైంసారూరల్: మండలంలోని చింతల్‌బోరి గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు సూర్యకాంత్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంజీవ్‌రెడ్డి, దేవేందర్ రెడ్డి, సాహెబ్‌రావుపటేల్, సచిన్ పటేల్, గజానంద్, రాజు, సాయినాథ్, గణేశ్, రాందాస్, నర్సారెడ్డి, ముత్యంరెడ్డి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### ‘చలో ఢిల్లీ’ జయప్రదం చేయండి

నిర్మల్‌టౌన్: కూలీల సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 4న చేపట్టే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బొప్పాని పద్మ అన్నారు. ఆదివారం నిర్మల్‌లోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశవ్యాప్తంగా మూడు కోట్ల వ్యవసాయ కూలీల సంతకాలు సేకరించి రాష్ట్రపతికి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలుతోపాటు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్‌కుమార్, సీపీఐ నాయకులు ఎస్ఎన్ రెడ్డి, దళిత సంఘం నాయకులు బొడ్డు లక్ష్మణ్, రాజేశ్వర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రంజిత్, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతి పాల్గొన్నారు.